**VISAKHAPATNAM APARTMENT RESIDENTS' WELFARE ASSOCIATION (VARWA)**

**Greater Visakha Resident Colony Associations' Federation (NIVAS)**

**Visakhapatnam** **Date: 10.01.2025**

**పత్రికా ప్రకటన**

ఫ్యూయల్ సర్దుబాటు ఛార్జీల పెంపుదలకు సంబంధించి ఈరోజు APERC  నిర్వహించిన బహిరంగ విచారణ లో వార్వా నివాస్ తరపున BB Ganesh, ప్రధాన కార్యదర్శి, వార్వా వర్చువల్ గా పాల్గొన్నారు. 2025 26 కి సంబంధించి డిస్కంలు ప్రతిపాదించిన టారిఫ్ సర్దుబాట్ల చార్జీల ప్రతిపాదనలకు అంగీకరించరాదని డిమాండ్ చేశారు.

FPPCA ఛార్జీలు దఫ దఫాలుగా ప్రజలపై వడ్డిస్తూ, ఛార్జీలు పెంచలేదని డిస్కంలు చెప్పడం అసత్యం. ఇప్పటికే మూడు FPPCA  ఛార్జీలు కరెంట్ బిల్లులో వేస్తూ ఉన్నారు. మరో దఫా భారం వెయ్యడానికి డిస్కంలు ప్రతిపాదనలు పెట్టడం చాలా అన్యాయం. కరెంటు వాడిన దానికి, వచ్చిన బిల్లు కి సంబంధం లేకుండా వుంది.  వాడిన కరెంటు కి 50 నుండి 60 శాతం వరకు బిల్లులు పెరుగుతున్నాయి. మరో దఫా వడ్డీస్తే వినియోగదారులు తట్టుకోలేరు. విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ FPPCA ఛార్జీలు మళ్ళీ పెంచడానికి అనుమతి నిరాకరించాలని APERC కి విజ్ఞప్తి చేశాము. Time of day వర్గీకరణ ప్రకారం విద్యుత్ వినియోగం ఎవరికీ సాధ్యం కాదు. ఇది డిస్కంలకు ఉపయోగపడవచ్చు. కానీ వినియోగదారులకు కాదు. కాబట్టి, ఈ వర్గీకరణ ఆమోదించరాదని కోరారు.

ప్రీపెయిడ్ ఛార్జీల విధానం అమలు చేయడానికి స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. కానీ, విద్యుత్ అనేది టెలిఫోన్ సదుపాయం లాంటిది కాదు. విద్యుత్ నిత్యావసర మైనది. ప్రీపెయిడ్ విధానం తో వినియోగదారులను ఇబ్బందులకు గురి చేసే స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని కోరాము. Must run category లో లేదని ప్రభుత్వ రంగ థర్మల్ విద్యుత్ జనరేషన్ ను ఆపు చెయ్యడం సరి కాదని తెలిపాము.

1750 కోట్ల రూపాయల అవినీతి SECI తో సౌర విద్యుత్ కొనుగోలు లో జరిగింది. ఈ అవినీతి పైన విచారణ జరిపించి, విద్యుత్ సంస్థకు నష్ట నివారణ చెయ్యాలని, తద్వారా వినియోగదారుల పైన భారం తగ్గించాలని. కమిషన్ వారు ఇందులో జోక్యం చేసుకోవాలని కోరాము.

ఇట్లు

**BB Ganesh, General Secretary, VARWA - 94401 33400**

**Pitta Narayana Murty, General Secretary, NIVAS. 94917 89269**

Address:
B 25, Jeevan Soudha Apartments, MMTC Colony Bus Stop,
Seethammadhara, Visakhapatnam – 530022.